కస్తూర్బా లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కొడంగల్, జూన్ 20 : పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పీడబ్ల్యూసీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. పీడబ్ల్యూసీ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ లక్ష్మీకాంత్, మేనేజర్ రమతో పాటు ఎంఈవో రాంరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందుకునే సౌకర్యాన్ని కల్పించడం పట్ల ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా పాఠశాల ప్రత్యేకాధికారి ప్రవంతి ధన్యవాదాలు తెలిపారు.

ఉచితంగా నోటుబుక్స్ పంపిణీ

పరిగి, జూన్ 20 : పరిగి పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు పట్టణానికి చెందిన మలిపెద్ది నవీన్‌కుమార్‌గుప్తా ఉచితంగా నోట్‌బుక్స్ అంద జేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి హరి శ్చందర్ చేతులమీదుగా నవీన్‌కుమార్ విద్యార్థినులకు ఒక్కొక్కరికీ 6 చొప్పున నోట్‌బుక్స్‌ను అందజే శారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్‌ను ఎంఈవో అభినందించారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కె.హేమలత, ప్రధానోపాధ్యాయులు కనకాచారి, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, వినీల, శ్రీశైలం, స్వాతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం..



కులకచర్ల, జూన్ 20 : రక్తదానం మహాదానమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలో సామాజిక వేత్త కుమ్మరి స్వామి జన్మదినం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు బొలుసాని శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్2 అధ్యక్షుడు కరె భరత్ కుమార్, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, కులకచర్ల గ్రామ మాజీ సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, కులకచర్ల అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్రలింగం, నాయకులు విఠల్‌నాయక్, కామునిపల్లి వెంకటయ్య, శ్రీనివాస్, వికారాబాద్ ప్రభుత్వాస్పత్రి రక్తదాన వైద్య బృందం, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



పరిగి, జూన్ 20: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నమస్తే తెలంగాణ పరిగి టౌన్ రిపోర్టర్ బొంపల్లి రాజు కుటుంబసభ్యులకు గురువారం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తరపున ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ బి.హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ. సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ కె.వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌లు రూ.45వేలు ఆర్థిక సాయం అందజేశారు.

డిజిటల్ పాస్‌పుస్తకాలు ఇవ్వాలని వినతి



బొంరాస్‌పేట, జూన్ 20 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు డిజిటల్ పాసు పుస్తకాలు ఇవ్వాలని, పట్టా భూముల్లో తప్పులను సరి చేయాలని ప్రజా సంఘాల నాయకులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ రవికి వినతిపత్రం అందజేశారు. డిజిటల్ పాసు పుస్తకాలు ఇవ్వాలని, తప్పులను సరి చేయాలని చాలా రోజుల నుంచి రైతులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరించకుంటే 24వ తేదీ నుంచి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, కేఎన్‌పీఎస్ నాయకుడు లక్ష్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని స్పీకర్‌కు వినతి

వికారాబాద్, జూన్ 20 : వికారాబాద్ మున్సిపల్ ఔట్ సోర్సింగ్‌లో బిల్ కలెక్టర్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గురువారం వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిల్‌కలెక్టర్లు మాట్లాడుతూ వికారాబాద్ పుర పాలక సంఘం కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ బిల్లు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఆదాయ సమీకరణలో తమవంతు పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ఔట్ సోర్సింగ్ బిల్లు కలెక్టర్ గా సేవలనుఅందించామని, ప్రభుత్వం గుర్తించి తమకు ఉద్యోగ భద్రత, రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. గత 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీగా ఉన్నప్పటి నుంచి ప్రస్తుతం మున్సిపల్‌గా మారిన తరువాత కూడా, తాము పజలకు సేవలు అందజేస్తున్నట్లు వివరించారు. ఔట్ సోర్సింగ్ బిల్లు కలెక్టర్లను రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో చందర్ సింగ్, జగదీశ్ అరుణ్, మహిపాల్, సోమయ్య, అశోక్, శ్రీహరి, సాయికుమార్ ఉన్నారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

• తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి • ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

తాండూరు, జూన్ 20 : విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు క్యాంపు కార్యాలయంలో యూలాల మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు రూ.80,09,280 విలువగల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడంతో పాటు తాండూరు పట్టణంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, ప్రహరీ, మరుగుదొడ్లు, 7వ వార్డులో గల ఎన్టీఆర్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ, డ్వాక్రా భవనా లను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి పేదింటి ఆడపిల్ల మెడలో బంగారం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం త్వరలో తులం బంగారం ఇస్తుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలోనే ఉంటా నన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వాటిల్లినా వాటిని తన దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా నియోజకవర్గ అభి వృద్ధిలో తనతో ప్రతి ఒక్క రూ కలసి రావాలన్నారు. ప్రజల ఆస్తులకు, వారి గౌరవ మర్యాద లకు ఎవరు విఘాతం కలిగించిన ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు తమ ఆస్తులకు ఇతరులు అడ్డం కులు కలిపిస్తున్నారని భావిస్తే తనను నేరుగా సంప్రదించాలన్నారు. ఎంతటి వారైనా వారిపై చట్ట ప్రకారం చర్యలను తీసుకుంటామన్నారు.

పెద్దేముల్: మండల పరిధిలోని గొట్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో రూ.18 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్‌కు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాలలో రూ.27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి, మారేపల్లి గ్రామ సమీపంలోని కేజీబీవీలో రూ.2 కోట్ల 30 లక్షలతో కాలేజీభవన సముదాయం, టాయి లెట్స్, సైన్స్ ల్యాబ్‌లకు గురువారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి వారిని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు.
కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫామ్‌లను పంపిణీ చేసి కిచెన్ రూమ్‌ను పరి శీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. సిబ్బంది పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.

తాండూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొ న్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.
కార్య క్రమంలో జడ్పీటీసీ ధారాసింగ్, పార్టీ నాయకులు పి.నారాయణ రెడ్డి, పి. మహిపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, కె.గోపాల్‌రెడ్డి, కె.గోపాలకృష్ణ, ఎన్. ఎల్లారెడ్డి,ప్రవీణ్ కుమార్,రవిశంకర్, మురళీగౌడ్, డీవై చిన్న నర్సింహులు, లొంక నర్సింహులు, బాల్ రెడ్డి,లాల్‌రెడ్డి, మల్లేశం, డీవై నర్సింహులు, గోపాల్, విద్యాసాగర్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ ఎస్,నారాయణ రెడ్డి,డైరెక్టర్లు హరిసూదన్‌రెడ్డి, ఎక్బాల్, రాంశెట్టి, రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ఎండీ. రియాజ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, వీరారెడ్డి, ఆనందం, సాయిబాబా, రాములు, మల్లేశం, మల్లప్ప, బాబుసింగ్, ప్రిన్సిపాల్ గాయత్రి,ఎస్‌వో రాజేశ్వరీ, హైస్కూల్ హెచ్‌ఎంలు సునీత, అక్కమాదేవి, ద్యావరి నరేందర్ రెడ్డి, రాధాకృష్ణ, పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయ కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కులకచర్లలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, వైద్యులు

కులకచర్ల, జూన్ 20 : పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయడం వలన నులిపురుగుల బారి నుంచి కాపాడుకోవడంతో పాటు రక్తహీనత నుంచి బయటపడవచ్చని ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, కులకచర్ల మండల వైద్యాధికారి వాజిహుద్దీన్, ఎంఈవో అబీబ్ హైమద్, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించడం ద్వారా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లల్లో ఏకాగ్రత పెరిగి పోషకాహార లోపాన్ని నివారిస్తుందని చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం మాత్ర, మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర వేసుకోవడం ద్వారా నులిపురుగులు నశిస్తాయని తెలిపారు. కులకచర్ల, చౌడాపూర్ మండలల్లో 16857మంది పిల్లలకు గాను 13594మంది పిల్లలకు మాత్రలు వేయించినట్లు తెలిపారు. మిగిలిపోయిన 3263మంది పిల్లలకు ఈ నెల 27న మాత్రలు వేయిస్తామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా మాత్రలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పీడీ ఖాజా, ఉపాధ్యాయులు అయేశా, లత, నిర్మల, మహేశ్‌రెడ్డి, రాములు, శివకుమార్, మోహన్, ఏఎన్ఎంలు సుజాత, జంగమ్మ, స్వరూప సునిత, లావణ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: పిల్లల్లో నులి పురుగుల వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని బొట్లవానితండా బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యా ర్థినులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలో 9070 మందికి మాత్రలు వేయాలన్నది లక్ష్యంకాగా గురువారం 7503 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శివరాజ్, హెచ్ఎం విక్రంసింగ్ రాథోడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



దోమ: శివారెడ్డి పాఠశాలలో..

మర్పల్లి పాఠశాలలో..

తాండూరు రూరల్: విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తే, రోగాలు ధరి చేరవని జినుగుర్తి పీహెచ్‌సీ డాక్టర్ రసీద్ అన్నారు. గురువారం జినుగుర్తి పాఠశాలలో జాతీయ నూలిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అపరిశుభ్రత కారణంగా పొట్టలో నులిపురుగులు ఏర్పడుతూ ఉంటాయని తెలిపారు. దీని ద్వారా చిన్నారులు కడుపులో నొప్పి, బహిర్భూమికి వెళ్లినప్పుడు పురుగులు పడుతుంటాయని తెలిపారు. దీని కారణంగా చిన్నారులు అనారోగ్యం పాలు కావ డానికి అస్కారం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పౌష్టికాహారంతోపాటు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. హెచ్ఎం మృత్యుంజస్వామి మాట్లాడుతూ విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటే రోగాలు దరి చేరవని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు ఇచ్చిన మందు బిల్లను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్యోగ కార్యకర్తలు ఉన్నారు.
మర్పల్లి: చిన్నారులకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని పట్లూర్ పీహెచ్‌సీ డాక్టర్ నేహ అన్నారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మాత్రలు ఎలాంటి హాని చేయవని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి చిన్నారులకు మాత్రలు వేయించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు..
దోమ: దోమ మండల పరిధిలోని శివారెడ్డిపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు ఎంపీవో సోమలింగంతో కలిసి ఎంపీడీవో మహేష్‌బాబు నులిపురుగుల నివారణా మాత్ర లను బాలబాలికలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఆరో గ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం జాతీయ నులిసురుగుల నివారణా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ అమృత,ఉపాధ్యాయులు రియాన, వెంకటాచారి, గౌతమ్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్, ఆశావర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: బొట్లవానితండాలో

నీట్ పేపర్ లీకేజీపై నిరసన



పరిగిలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పరిగి, జూన్ 20: నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పరిగిలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి సంబంధించిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమై లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలన్నారు. తెలంగాణలో గ్రూప్ వన్ పేపర్ లీక్ అయిన పుడు గగ్గోలు పెట్టిన బీజేపీ నేతలు నీట్ పేపర్ లీకే జీపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నీట్ పరీక్షను రద్దు చేసి, పరీక్ష లీకేజీ కి పాల్పడిన వారిని శిక్షించాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు సత్యయ్య, రఘురాం, సత్యయ్య, శేఖర్, ప్రభు, వెంకటయ్య, చంద్రయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

27న తైబజార్ వేలం

పరిగి, జూన్ 20: 2024-25 ఆర్థిక సం వత్సరానికిగాను పరిగి తైబజార్ బహిరంగ వేలంపాట ఈనెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు పురపాలక సం ఘం కార్యాల యంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తైబజార్ వేలంపాటలో పాల్గొన దలచిన వారు 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తుతోపాటు తిరిగిరాని సొమ్ము రూ.5000, ధరావత్తు రూ.3,00,000 కమీషనర్ పురపాలక సంఘం పరిగి పేరిట బ్యాంకు డీడీ సమర్పించాలన్నారు. దీనితో పాటు రూ.10,00,000 బ్యాంక్ సాల్వెన్సీ లేదా వాల్యుయేషన్ సర్టిఫికెట్ జతపరిచి దరఖాస్తును పురపాలక సంఘం కార్యా లయంలో అందజేయాలని పేర్కొన్నారు.

నేడు మండల సమావేశం

కులకచర్ల, జూన్ 20 : కులకచర్ల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణనా యక్ తెలిపారు. ఉదయం 10.30లకు మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ఈ సమా వేశానికి ఎంపీపీ సత్యహరిశ్చంద్ర అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు సకాలంతో హాజరుకావాలని కోరారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

దోమ,జూన్ 20: రైతులు సొసైటీలో తీసు కున్న ఎల్టీ లోన్‌లను సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలో ఉన్న మోత్కూర్ సహకార సంఘం కార్యా య లయంలో ఆయన మాట్లాడుతూ ఎల్టీ లోన్‌ల రూపంలో పొందిన డబ్బును రైతు లు సకాలంలో చెల్లించి తోటి రైతులకు సహ కరించాలని ఆయన కోరారు. సహకార సంఘాలు రైతులకు సబ్సిడీపై విత్తనాలను సైతం అందజేస్తున్నాయన్నారు.ఈ కార్యక్ర మంలో సీఈవో యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, యువ నాయకుడు మచ్చేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో (రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్) ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మైనార్టీ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు టిజిటి, పిజిటి, జూనియర్ లెక్చరర్స్ అభ్యర్థులు అవసరమని, అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు తమను సంప్రదించాలని వినాయక అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ కోరుతోంది. పూర్తి వివరాలకు ఉప్పల్ క్రాస్ రోడ్, హైదరాబాద్, సెల్ నెంబర్: 8341852618, 7416553834, 9922337002 సంప్రదించవచ్చు. అలాగే రెజ్యూమ్‌ను vinayakaoutsourcingagency@Gmail.com పంపుకోవాలనీ వారు సూచించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: TANDUR
O.S.No.: 11 of 2024
Between:
Bayamolla Kashamma & Another
... Plaintiffs
AND
1. The General Manager, Cement Corporation of India Ltd. Karankote Village, Tandur Mandal, Vikarabad Dist.
2. Jammy Rakesh Kumar, Electrical Contractor, C.C.I., Tandur.
3. To whomsoever it may concern
... Defendants
To
WHOMSOEVER IT MAY CONCERN
Whereas, the Plaintiffs filed a suit for declaration of Plaintiffs as legal heirs of the deceased, Boyamolla Hanmanthu S/o Boyamolla Kistappa R/o Karankote Village, Tandur Mandal, Vikarabad Dist., and the same is posted to 28-06-2024 for appearance of persons to whom the matter relates and whosoever it may concern to raise any objections, if any. Hence, you are hereby directed to appear in person or through Advocate on the said date before the Hon'ble Court at Tandur.
// By Order of the Court //
Sd/- **BALI SHIVA KUMAR,** Advocate, R/o H.No.6-5-27/5, First Floor, Bali Complex, Tandur, Vikarabad District.
Cell: 94407 02086

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, LAKKALO BALAMANI, W/o. Lakkalo Jagan Rao, R/o. Gowrelli (V), Abdullapurmet (M), Hayathnagar, R.R. Dist., T.S. Changed My Name as LAKKALO LAVANYA (After Marriage) instead of LAKKALO BALAMANI (Before Marriage).
NT-333896

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న, క్రయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962